


## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 244 శనివారం 20 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distirects

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

**డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్**

**లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి**

**కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**

హైదరాబాద్, **డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులుమిగతా 2లో...



## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

**సరదాగా ముచ్చిటించుకున్న సభ్యులు**

**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తనమిగతా 2లో...





## భారత్‌తో సంబంధాల కోసం.. డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

- డిఫెన్స్ పాలసీలో కీలక అంశాలు
- డిఫెన్స్ రంగంలో భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం
- స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత ఉమ్మడి లక్ష్యాల సాధన
- చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందడం




# ఉద్యోగ అభ్యర్థులు నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్‌లో పీఎస్సీ ఛైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము**

**నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు**

**అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన**




హైదరాబాద్, **డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు.మిగతా 2లో...

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

**74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం**

**రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి**



హైదరాబాద్,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

**తిరుపతి,భీమవరంలకు తొలి రెండు స్థానాలు**

అమరావతి **డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా..మిగతా 2లో...

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

**9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ**

**సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**

అమరావతి,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. మిగతా 2లో...



## ఎంపిటిసి,జడ్పీటిసిలకు త్రిపేర్ కండి

### పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

**గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు**

**ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి**

**గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్**

రాజన్నసిరిసిల్ల, **డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్‌ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

**నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు**

**హెూలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ**

**మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా**

**కొత్త టైం టేబుల్‌ను విడుదల**

2లో.




2లో.

**భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన.**

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు
తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి
# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి






(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

### మహిళల పట్ల సున్నితత్వం అవసరం

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

### 'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు ద ృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్క ృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. "త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష? దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## భారత్‌తో సంబంధాల కోసం..
# డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

న్యూఢిల్లీ, **డిసెంబర్ 19 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**
భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకమైన వార్షిక రక్షణ విధాన బిల్లుపై (డిఫెన్స్ పాలసీ) సంతకం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో కొనసాగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించడానికి క్వాడ్ కూటమి ద్వారా భారత్‌తో సంబంధాలను విస్తృతం చేయాలని అమెరికా భావిస్తోంది.
ట్రంప్ సంతకం చేసిన ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026లో భారత్?తో రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం, క్వాడ్ కూటమి ద్వారా స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత లక్ష్యాలను సాధించడం, చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొని అమెరికా ప్రయోజనాలను పరిరక్షించడం వంటి అంశాలు ఉన్నాయి.
ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, దేశీయంగా, విదేశాల నుంచి వచ్చే బెదిరింపుల నుంచి దేశాన్ని కాపాడటానికి, రక్షణ పారిశ్రామిక రంగ పునాదులను బలోపేతం చేయడానికి ఈ చట్టం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. భారత్‌తో రక్షణ రంగంలో మరింత సహకారం ద్వారానే ఇండో-పసిఫిక్ రీజియన్ లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.
ఈ బిల్లు అమలులోకి వస్తే ఇరు దేశాల మధ్య సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ వాణిజ్యం, విపత్తుల సమయంలో మానవతా సహాయం, సముద్ర భద్రత వంటి అంశాల్లో సహకారం వంటి ప్రయోజనాలు ఉండనున్నాయి.

# ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫ్లలెఫ్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు
ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి)

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు
నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజీ తరువాయి)

నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

# ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

అమరావతి,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల దృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి. వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు. మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.
ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్
# జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%ా% జై హింద్%ా%" అని నినాదం చేశారు.

## బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకుల దాడులపై ఖండన.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు.**



**బయ్యారం/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తుండడం పట్ల భారతీయ జనతా పార్టీ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును గాంధీజీ కలలుగన్న రామ రాజ్యం కోసమే (వీబీజీ రాంజీ)బిల్లు పేరును మార్చడం జరిగిందని, ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలజడి

### 100 పడకల ఆసుపత్రి స్థలంపై పంతం

### - 'మా వైపే నిర్మించాలి' అంటూ పోరాటం



**వర్ధన్నపేట/డిసెంబర్ 19 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేటలో ప్రతిపాదిత 100 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలంపై వివాదం తలెత్తింది. ఉపరపల్లి క్రాస్ వద్ద ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు భూమిపూజ చేసి శంకుస్థాపన చేయడంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తింది. ఆసుపత్రి తమ ప్రాంతానికి సమీపంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ కాట్రియాల సహా ఇతర ప్రాంతాల ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. 'మాదగ్గరనే నిర్మించాలి%ొ% కాదు కాదు మా వైపే కావాలి' అంటూ నినాదాలు చేస్తూ పంతం మీద పోరాటానికి సిద్ధమయ్యారు. గ్రామాల నుంచి కూడా ప్రజలు చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అఖిలపక్ష నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో చేరడంతో అక్కడ అలజడి ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అక్కడికి చేరుకుని ప్రజల వాదనలు విన్నారు. అనంతరం ఎంఆర్వో విజయ్‌సాగర్‌ను పిలిపించి ప్రభుత్వ భూమి ఎక్కడ అందుబాటులో ఉందో పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం విషయంలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో పరిస్థితి క్రమంగా శాంతించింది.

## సర్పంచ్ సహేంద్ర భిక్షపతి కి సన్మానం



**రాయపర్తి/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి గ్రామ సర్పంచ్ ఎన్నికైన గారే సంహేంద్రబిక్షపతి నీ మండల కేంద్రంలోని వారి నివాసంలో రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి,ఎస్ వి ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందడం అభినందనీయం అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్, ఎండి గౌస్ ఖాన్, చేగొండ ప్రశాంత్, కోల పవన్ గౌడ్, కోతి వీరన్న, సదరపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి నుండి సర్పంచ్

### ఆర్ఎంపీ మిత్రులు ఘనంగా సన్మానం



**హుజురాబాద్/డిసెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** బొమ్మకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేముల శ్రీకాంత్ సర్పంచ్ గా గెల్పొందిన సందర్భంగా వారికి శాలువాతో ఘన సన్మానం చేశారు సర్పంచ్ గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మంచి పేరు బొమ్మకల్ గ్రామానికి తేవాలని వాళ్ళు చెప్పారు .శ్రీకాంత్ ఇంతకుముందు పేద ప్రజలకు ఆర్ఎంపి వైద్యుడిగా సేవలు అందించా ఇప్పుడు ఊరు ప్రజలకు సర్పంచ్ గా అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. శ్రీ విఘ్నేశ్వర ఆర్ఎంపి యూనియన్ ఆర్.ఎం.పి మండల ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అడ్డగట్ల కృష్ణమూర్తి ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల సదానందం తిప్పిరి శెట్టి రమేష్ కందుకూరి. భాస్కర్ రాజు సతీష్ సాయి హరీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎరువుల కోసం మొబైల్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి.

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**



**బయ్యారం/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా మొబైల్ బుకింగ్ యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే.రాజు మాట్లాడుతూ రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా,క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు రైతులకు సమయానికి యూరియ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా మొబైల్ బుకింగ్ యాప్ ప్రారంభించనున్నదని బయ్యారం వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది. దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీపంలో ఎరువుల డీలరును ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో కల్పించారు. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి. ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు,ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు,పట్టా పాస్ బుక్ లేని రైతులు సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.

రైతులు మీ యొక్క పంట నమోదు కూడా ఇందులో పొందుపరుచుకొనే అవకాశం ఉందని,ఆ యొక్క సమాచారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయంలో ఉపయోగపడుతుంది కాబట్టి జాగ్రత్త గా నమోదు చేసుకోవాలన్నారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు,అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందన్నారు. మండల రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సెమీ క్రిస్మస్ కి ఆహ్వానించిన, టి సిసి రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్



**కల్లూరు/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు లో రెవ, డా: పి. ఎనోష్ కుమార్ ,ని టి.సి.సి రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్ ,తల్లాడ మండల టి.సి.సి అధ్యక్షులు ఎల్డర్, టి. సాల్మన్ రాజ్. రెవ, డా: పి. ఎనోష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అడ్వాన్స్‌క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 20వ, తేదీ సాయంకాలం మేకల ప్రసాద్ తండ్రిగారైన మేకల ఆంద్రూస్ మెమోరియల్ సర్వీస్ లో పాల్గొని సెమి క్రిస్మస్ సందేశాన్ని అందించనున్నారు అనంతరం సేవ పరిచర్యను గూర్చి పలు విషయాలు చర్చించడం జరిగింది.

## బి ఆర్ ఎస్ మద్దతు తో గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్ ల అభినందన సభలోసండ్ర.



**కల్లూరు/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లకు అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్‌ల అభినందన సభలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, కల్లూరు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు గాను 12 పంచాయితీల్లో బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నియోజకవర్గంలో సుమారు 40 శాతం మేర బి ఆర్ ఎస్ అభ్యర్థులే గెలిచారని పేర్కొన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ నాయకుల రాజకీయ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన సండ్ర వెంకట వీరయ్య, "నిప్పు తొక్కిన కోతిలా కొందరు నాయకులు రెచ్చిపోయారు. ఇళ్లు రావు, రేషన్ కార్డులు రావు అంటూ ప్రజలను బెదిరించారు. ఇదేనా రాజకీయం?" అని ప్రశ్నించారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను తలపించే విధంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. బి ఆర్ ఎస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలు అందించిందని, అయితే ప్రచార రథం ఎక్కి తమ అభ్యర్థి గెలిస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పిన వారు, ఎన్నికల అనంతరం గెలిచిన అభ్యర్థులను కూడా తమవాళ్లేనని చెప్పుకునే స్థాయికి దిగజారారని విమర్శించారు. జిల్లాలోనే కల్లూరు మండలంలో అత్యధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ సర్పంచ్‌లు గెలుపొందారని పేర్కొన్న ఆయన, రాబోయే కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రణాళికను ఇప్పటి నుంచే ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కల్లూరులో 50 పడకల ఆసుపత్రి ప్రారంభించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోందని, సింగరేణి నిధులతో గ్రామాల్లో నిర్మించిన అనేక భవనాలను ఇప్పటికీ ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ శ్రేణులు మొక్కవోని దీక్షతో పనిచేశారని ప్రశంసించిన సండ్ర వెంకట వీరయ్య, రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలు వీడి ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకోవాలని ప్రత్యర్థులకు సూచించారు. గెలిచిన సర్పంచ్‌లు విజయ గర్వంతో కాకుండా నిరంతరం ప్రజాసేవలో ఉండాలని, ఓడిపోయిన అభ్యర్థులు అధైర్యపడకుండా ప్రజల్లోనే ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేశవాపురం సర్పంచ్ గా సంచలన విజయం సాధించిన వనిగండ్ల మాధవరావు..



**తల్లాడ/డిసెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కేశవాపురం సర్పంచిగా వనిగండ్ల మాధవరావు సంచలన విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున బరిలో ఉన్న ఆయన సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి వడ్లముడి వెంకటేశ్వరావుపై విజయం సాధించారు. ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన సాధం రమేష్ ను ఎన్నుకున్నారు. ఇరు పార్టీల నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికల పోరును తీసుకొని చరిత్రలో కనివిని రీతిలో మాధవరావు విజయభేరి మోగించారు. ఎంతో సౌమ్యుడుగా పేరు పొందిన ఆయన గెలిసి తన సత్తాను నిరూపించుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రెండు వార్డులు, బీఆర్ఎస్ పార్టీకి మూడు వార్డులు, తెలుగుదేశం పార్టీకి ఒక వార్డులను కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ నుండి చిన్నంశెట్టి శ్రీకాంత్, సాధం రమేష్, బీఆర్ఎస్ నుండి వనిగండ్ల పద్మావతి, పసుపులేటి రామకృష్ణ, మాగంటి దేవదానం, తెదేపా నుండి కట్ట భద్రమ్మ వార్డు సభ్యులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# బిఆర్ఎస్‌కు అఖండ మద్దతు

## - సత్తుపల్లి సర్పంచ్ ఎన్నికల్లో అపూర్వ విజయం






**తల్లాడ /డిసెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గ్రామీణ ప్రజలు అఖండ మద్దతు తెలుపుతూ అపూర్వ విజయాన్ని అందించారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ఓటర్లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా తమ అండగా నిలిచి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించిన సండ్ర వెంకట వీరయ్య, రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తప్పక ఓటమి తప్పదన్నారు. ప్రజలు పెట్టిన నమ్మకానికి తగినట్లే బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల పనితీరు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నివాసంలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచులు, వార్డు సభ్యులతో సమావేశమై వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిరిశాల దాసురావు, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీసీ నాయకుడు వీర కృష్ణ, టిడిపి నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు, రవి, వీరయ్య, లక్ష్మారెడ్డి, వెంకట్ లాలు, నరసింహారావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జివిఆర్, తిరుమల రావు, మోకరధోని, రామ్ రెడ్డి, ఎండి బాబు, మొక్క కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం



**తల్లాడ/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** సబ్ స్టేషన్ పరిధిలో20-12-2025, శనివారం తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును . ఏఈ రాయల ప్రసాద్,సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగును. అన్నారు.

# క్యాన్సర్ నిర్మూలన పై ప్రతిజ్ఞ

## కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్







**నర్సంపేట/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ అకాడమీ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ యొక్క సమన్వయంతో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని, ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా ప్రేరేపించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మారుతున్న జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని, క్యాన్సర్ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. అనంతరం క్యాన్సర్ నిర్మూలనపై ప్రతిజ్ఞను అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టాస్క్ కోఆర్డినేటర్ ఎంఎంకె రహీముద్దీన్, అధ్యాపక బృందం, విద్యార్థులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట మండలంలో సర్పంచ్ విజయం

## : మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు





**నర్సంపేట/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గం, చెన్నారావుపేట మండలంలోని సర్పంచ్ స్థానాలను గెలిచిన ప్రజలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లను సన్మానిస్తూ, ప్రజల ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా గ్రామాలను, తండాలను, పల్లెలను అభివృద్ధి చేయకుండా వదిలివేశారని విమర్శించారు. ఈ నిర్లక్ష్యం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తెచ్చే అవకాశం ఉందని. చెన్నారావుపేట మండల కేంద్రం సహా మేజర్ గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అందించిన ఆదరణ కు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.ఓడిపోయిన అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, పిఎస్ఎస్ ఛైర్మెన్, గెలుపొందిన వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి ఒక వరం..

## ప్రజల మన్ననలను పొందండి...తుమ్మల



**సత్తుపల్లి/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వపరంగా ఏ సహాయం కావాలన్నా మీకు నేను అండగా ఉంటా సర్పంచుల అభినందన కార్యక్రమంలో మంత్రి తుమ్మల హామీఇచ్చారు.పదవి ఒక వరం ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించారని వారి ఆకాంక్షకు అనుగుణంగా పని చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు సూచనలు చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని పాకల గూడెం తన వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను మంత్రి తుమ్మల ఘనంగా సన్మానించారు. మీ గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వపరంగా ఎలాంటి నిధులు కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉండాలని అది తన ఆకాంక్ష కోరిక అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రజల మన్ననలు పొందితే సుదీర్ఘకాలం రాజకీయాల్లో మనుగడ ఉంటుందని అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మంబ్యూరో/డిసెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** పాకబండ యందు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం ఖమ్మం పట్టణం పాకబండ దగ్గర నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2.5 కోట్ల నిధులతో ఖమ్మం పట్టణంలో పాకబండ వద్ద నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా చెరువు బజార్, హౌసింగ్ బోర్డ్, అల్లిపురం క్రాస్ రోడ్ ఐటి హబ్ ఏరియా, రామచంద్రయ్య నగర్, అబ్దుల్ కలాం నగర్, పార్శి బంధం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు అవుతుందని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఖమ్మం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి ఒక్క రూపాయి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.ఇ. శ్రీనివాస చారి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ఇంకా పలు శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ రోడ్డులో కోతుల బెడద నివారించండి...




మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అంద చేస్తున్న రాజీవ్ రోడ్డు నివాసులు మధుసూదన రాజు, నాగేశ్వరరావు.

**సత్తుపల్లి/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణ పరిధిలోని కృష్ణ మందిరం సమీపంలో గల రాజీవ్ రోడ్డులో కోతుల బెడద తీవ్రంగా ఉంది.పదుల సంఖ్యను దాటి కోతుల మంద ఇళ్ళ పైకి దాడీ చేస్తున్నాయి. ఇటీవల ఇద్దరు విశ్రాంత ఉపాధ్యాయులు సైతం కోతుల దాడీలో గాయపడ్డారు.కోతుల ఆగడాలు తీవ్రమవుతున్నందున తగిన చర్య తీసుకోవాలని కోరుతూ రాజీవ్ రోడ్డు నివాసులు సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహకు తమ సంతకాలతో కూడిన వినతిపత్రం తయారు చేసారు.ఈ వినతి పత్రాన్ని మధుసూదనరాజు, నాగేశ్వరరావు శుక్రవారం అందచేశారు. కమిషనర్ నరసింహ మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో కోతులను పట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.కొద్ది రోజులలోనే రాజీవ్ రోడ్డు ప్రజల ఇబ్బందిని తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# మండలంలో పర్యటించిన జక్కంపూడి రాము.





**తల్లాడ/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి రాము శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. అమెరికా నుండి వచ్చిన ఆయన తల్లాడకు చెందిన వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న అనారోగ్యంతో బాధపడుతుంటే ఆయనను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా స్వగ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారినీ అభినందించి వారితో కొద్దిసేపు మాట్లాడారు. సందర్భంగా మహిళలందరితో ఆయన ఆప్యాయంగా గడిపి పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. ఆయన రావడంతో గ్రామస్తులు అందరూ సంతోషంగా ఒక్కచోట చేరి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికీ మంచి జరుగుతుందని, ఎవరు అధైర్య పడద్దని ఆయన భరోసా కల్పించారు. అనంతరం యువకులతో కొద్దిసేపు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు మహిళలు,టిడిపి నాయకులు వేముల గోవిందు, నారపోగు ప్రసాద్,పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో నూతన సర్పంచుల
# అవగాహనే అభివృద్ధికి పునాది

**ధర్మసాగర్/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**
గ్రామ స్వరాజ్యం నిజంగా అమలవ్వాలంటే సర్పంచుల పాత్ర అత్యంత కీలకమైనది. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామపంచాయతీనే ప్రాథమిక పరిపాలనా కేంద్రం. అలాంటి గ్రామపంచాయతీకి నాయకత్వం వహించే సర్పంచ్ పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుంది.

పంచాయతీరాజ్ చట్టం గ్రామ పాలనకు మార్గదర్శక గ్రంథంలాంటిది. సర్పంచ్ అధికారాలు, విధులు, బాధ్యతలు అన్నీ ఈ చట్టంలో స్పష్టంగా పేర్కొనబడ్డాయి. చట్టంపై అవగాహన లేకుండా తీసుకునే నిర్ణయాలు గ్రామాభివృద్ధికి అడ్డంకిగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా నిధుల వినియోగం, తీర్మానాల అమలు, గ్రామసభల నిర్వహణ చట్టబద్ధంగా జరగాలి. గ్రామసభ ప్రజాస్వామ్యానికి ప్రాణం. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు గ్రామసభలు వేదికగా నిలుస్తాయి. గ్రామసభలను క్రమం తప్పకుండా నిర్వహించి, అందులో తీసుకున్న తీర్మానాలను అమలు చేయడం సర్పంచ్ ప్రధాన బాధ్యత. ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామాభివృద్ధి సాధ్యం కాదన్న సత్యాన్ని నూతన సర్పంచులు



సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్

గుర్తించాలి. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. గ్రామంలో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై సమగ్ర ప్రణాళికతో పనిచేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉంది. విద్య, ఆరోగ్యం గ్రామాభివృద్ధిలో కీలక అంశాలు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై పర్యవేక్షణ సర్పంచ్ చేయాలి. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను పొందేలా చూడాలి. గ్రామాల్లో కుల, మత, రాజకీయ విభేదాలు పెరుగుతున్న పరిస్థితుల్లో సర్పంచులు సమన్వయంతో వ్యవహరించాలి. వర్గ విభేదాలకు అతీతంగా, గ్రామ ఐక్యతను కాపాడే నాయకత్వం అవసరం. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయాలు పక్కనపెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఉపాధి హామీ పథకం వంటి కార్యక్రమాలు పారదర్శకంగా అమలు కావాలి. పనుల్లో అవినీతి ఆరోపణలకు తావులేకుండా సర్పంచులు జాగ్రత్తలు తీసుకోవాలి. వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి.గ్రామాభివృద్ధి అంటే కేవలం భవనాలు, రోడ్లు మాత్రమే కాదు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడితేనే అది నిజమైన అభివృద్ధి అవుతుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే సర్పంచ్ విజయానికి అసలైన కొలమానం. పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకుంటూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడితేనే గ్రామ స్వరాజ్యం సాకారం అవుతుంది.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

## కొత్త చట్టాలతో కార్మికుల హక్కులకు భంగం -కేంద్రం తీరుపై మండిపడ్డ లెఫ్ట్ నేతలు

విజయవాడ,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**
కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు.

స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్‌లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్




రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్‌ఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు. ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలన్నారు. ప్రభుత్వ రంగంలో బీమా కంపెనీలు ఉండడం వల్ల ప్రజల సొమ్ముకు, దేశ ఆర్థికవ్యవస్థకు భద్రత వుంటుందని 1956లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ 1న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ప్రభుత్వ రంగంలో ఏర్పడింది. 98 శాతం క్లెయిమ్‌లను సకాలంలో అమలు చేసి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన బీమా కంపెనీగా ఎల్‌ఐసి అభివృద్ధి చెందింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.54.52 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిఉంది. ఈ రంగాన్ని కబ్జా చేయాలని చాలా కాలంగా దేశ, విదేశీ బీమా కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ రంగంలో 50 శాతం లోపు మాత్రమే ప్రైవేట్ పెట్టుబడులు వుండాలనే నిబంధనను క్రమంగా సవరిస్తూ 74 శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ మోడీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పాస్ చేసుకుంది. ఈ నిర్ణయం పాలసీదారుల వ్యక్తిగత గోప్యతకు, దేశ ఆర్థిక భద్రతకు అత్యంత ప్రమాదం అని వారు అభిప్రాయపడ్డారు.

# కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

## న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు

## అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు -హెచ్చరించిన సైబర్ పోలీసులు

హైదరాబాద్,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**
క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్ల గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్



లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## 5వ వార్డ్ అభ్యర్థి గా విజయం సాధించిన

# గుంటుపల్లి కుమారి రవి



**తల్లాడ/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ గ్రామపంచాయతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుంటుపల్లి కుమారి రవి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తన సమీప అభ్యర్థి పై 95 ఓట్ల మెజార్టీ తో ఘనవిజయం సాధించారు. గుంటుపల్లి కుమారి గెలుపుతో టీడీపీ, బిఆర్‌ఎస్ శ్రేణులు గ్రామం లో టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణి చేసి భారీ సంబురాలు జరుపుకున్నారు. 5వ వార్డ్ గెలుపుకై సహకరించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, బందు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరపున అహర్నిశలు శ్రమించి సహకరించిన మరియు ఒక్క ఫోన్ కాల్ తో దూర ప్రాంతాలనుండి వొచ్చి ఓటు వేసి 5వ వార్డ్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# ప్రైవేట్ విద్యాసంస్థల సత్కారం



**సత్తుపల్లి/డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జరిగిన ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో ఖమ్మం పాడు సర్పంచ్ గా ఎన్నికైన శ్రీనిధి స్కూల్ (మధిర ) కరస్పాండెంట్ అంజన బాబుకు శుక్రవారం సత్తుపల్లిలో సత్కారం జరిగింది. శాలువ,పుష్పగుచ్ఛం, పుస్తకాలు , జ్ఞాపిక లతో సత్కరించారు.
సత్తుపల్లి డివిజన్ ప్రైవేటు విద్యాసంస్థల (ట్రస్మా) ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి స్కూల్ లో ఈ కార్యక్రమం జరిగింది. సౌమ్యుడు, విద్యావేత్త అయిన అంజన బాబు సర్పంచిగా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, సంఘ బాధ్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# 29 నుండి జనవరి 2వ తేదీ వరకు

## కపిలేశ్వరాలయంలో తెప్పోత్సవాలు

తిరుపతి,**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 29 నుండి జనవరి 2వ తేదీ వరకు తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఐదు రోజులపాటు జరిగే తెప్పోత్సవాల లో మొదటిరోజైన డిసెంబరు 29వ తేదీన శ్రీ వినాయక స్వామివారు, శ్రీ చంద్రశేఖర్ స్వామివారు పుష్కరిణిలో 9 చుట్లు విహరిస్తారు. నవంబరు 30న శ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారు 9 చుట్లు, డిసెంబరు 31న శ్రీ సోమస్కందస్వామివారు 9 చుట్లు, జనవరి 1న శ్రీ కామాక్షి అమ్మవారు 9 చుట్లు, జనవరి 2న శ్రీ చండికేశ్వరస్వామివారు మరియు శ్రీ చంద్రశేఖర స్వామివారు తెప్పలపై 9 చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఊంజల సేవ, తెప్పోత్సవాలు నిర్వహిస్తారు.జనవరి 3వ తేదీన ఆరుద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు, శ్రీ శివగామి అమ్మవారు, శ్రీ మాణిక్యవాసగ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించనున్నారు. తెప్పోత్సవాల సందర్భంగా టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు...

## క్రికెటర్లు యువరాజ్ , రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**
అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా



శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.